నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌నకు ఎంపిక

అప్పారావు

కామారెడ్డి, మార్చి 20 : ఈ నెల 21 నుంచి 23 వరకు చండీఘర్‌లో నిర్వహించే నేషనల్ చాంపియన్ 2023-24 టోర్నమెంట్‌కు కామారెడ్డికి చెందిన తెలంగాణ పౌరసరఫరాల శాఖ మేనేజర్ క్వాలిటీ కంట్రోల్ అధికారిగా పని చేస్తున్న బీ.వీ.వీ.అప్పారావు ఎంపికయ్యాడు. చండీఘర్‌లో నిర్వహించే ఈ టోర్నీలో 65 ప్లస్ కేటగిరిలో సింగిల్స్ డబుల్స్‌లో పాల్గొననున్నారు. ఆయన ఎంపిక కావడంపై డీఎస్‌వో మల్లికార్జున, ఏఎస్‌వో నిత్యానంద, కోచ్ సందీప్ అభినందించారు.

మహిళా సంఘాల సభ్యులతో అమ్మ కమిటీ ఏర్పాటు

నూతనంగా ఏర్పాటైన అమ్మ కమిటీ సభ్యులు

బాన్సువాడ రూరల్, మార్చి 20 : పాఠశాలలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలతో అమ్మ కమిటీలు వేయాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం మండలంలోని దేశాయిపేట్ ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా అమ్మ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయుడు సంతోష్‌కుమార్ చైర్మన్‌గా 15 మంది సభ్యులతో కలిసి కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ ఉద్దేశాలు, పాఠశాల అభివృద్ధికి కమిటీ చేపట్టాల్సిన చర్యలను ప్రధానోపాధ్యాయుడు వివరించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు సఫియా, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలి

భిక్కనూరు, మార్చి 20 : 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక, గిరిజన సంక్షేమ ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆన్‌లైన్‌లో ఈ నెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కిచెన్ షెడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థల పరిశీలన

నస్రుల్లాబాద్, మార్చి 20 : బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతీబాపూలే పాఠశాలలో కిచెన్ షెడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ రఘు బుధవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.5 లక్షలు కిచెన్ షెడ్డుకు, రూ.5లక్షలు డ్రైనేజీ పనులకు ఎంపీపీ నిధుల ద్వారా మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సందీప్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, బీఆర్ఎస్ నాయకులు మన్నాన్, కొరిమె రఘు ఉన్నారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

కుక్కల సంతాన నియంత్రణకు ప్రత్యేక కేంద్రాలు

■ కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, మార్చి 20 : వీధి కుక్కల సంతానాన్ని తగ్గించడానికి కామారెడ్డి పట్టణంలోని రామేశ్వర్ పల్లిలో యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఈ నెలాఖరులోగా ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మినీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జంతు హింస నివారణ సంఘం సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కామారెడ్డి మున్సిపాలిటీతోపాటు బాన్సువాడ, ఎల్లారెడ్డిలో కూడా ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కేంద్రాలను నడిపించేందుకు అవసరమైన నిధుల కోసం మున్సిపాలిటీ మాత్రమేగాక జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జంతు ప్రేమికులు తమ పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. వేసవిలో జంతువులు, పక్షుల దాహార్తికి ఆరుబయట నీటి సదుపాయం, గింజలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలు చెత్తను బయట వేయరాదని సూచించారు. జంతువులను రవాణా చేసేటప్పుడు బాధ కలిగించకుండా తరలించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి సంహారావు, సభ్యులు క్యాతం సిద్ధిరాములు, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో భాగ్యలక్ష్మి, డీఈవో రాజు, వాణిజ్య పన్నుల అధికారి రవి కుమార్, ఎస్సై సుభాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కరపత్రాల ఆవిష్కరణ

కవిత్వ లక్షణాలు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న తె.ర.వే నాయకులు

కామారెడ్డి, మార్చి 20 : కవిత్వ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కర్షక్ బీఈడీ కళాశాల ఆవరణలో తె.ర.వే ఆధ్వర్యంలో కవిత్వ లక్షణాలు, ప్రయోజనాలు తెలియజేసే కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కవి నిజాయతీగా ఉండి ప్రజల బాధలకు తన రచనల ద్వారా పరిష్కార మార్గం చూపాలని, కవిత్వానికి సామాజిక ప్రయోజనం ఉండాలని, కవి తాను మేల్కొంటు ఇతరులను మేల్కొల్పుతాడని అన్నారు. కార్యక్రమంలో తె.ర.వే. జిల్లా అధ్యక్షుడు గఫూర్ శిక్షక్, ప్రతినిధులు మంద పీతాంబర్, ఎనిశెట్టి గంగాప్రసాద్, కార్యదర్శి మోహన్ రాజ్, నాగభూషణం, కాసర్ల రామచంద్రం, వకులాభరణం, సుధాకర్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

నిరసన తెలుపుతున్న మెడికల్ ఎంప్లాయీస్

కామారెడ్డి, మార్చి 20 : కామారెడ్డి జిల్లా ఎస్‌హెచ్ఎంలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, మూడు నెలల వేతనం చెల్లించాలని బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖాన వద్ద మెడికల్ ఎంప్లాయీస్ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు నెలలుగా వేతనాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బాలరాజు, ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు దశరథ్, ఉద్యోగులు రమణ, సిద్దార్థగౌడ్, రాజు, బాలకృష్ణ, భరత్, స్వాతి, గీత, దివ్య పాల్గొన్నారు.

ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

కామారెడ్డి, మార్చి 20 : జిల్లా కేంద్రంలో ఉన్న మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రణీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. tmreis.telangana.cgg.gov.in లేదా టీఎంఆర్ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల స్థాయిలో 5 నుంచి 8వ తరగతి వరకు మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలిపారు.

మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ తరగతులలో ప్రవేశానికి ఈ నెల 31 వ తేది గడువు పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9441315327 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

విద్యుత్ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన విద్యుత్ ఉద్యోగుల సంఘం సభ్యులు

కామారెడ్డి, మార్చి 20 : జిల్లా విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక వరలక్ష్మి గార్డెన్‌లో విద్యుత్ ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సాయిబాబా హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా బోయ కమలాకర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, అదనపు కార్యదర్శిగా పార్వయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా జగదీశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. కార్మికుల సమస్యల కోసం యాజమాన్యంతో పోరాడడానికి 1104 జిల్లా కార్యవర్గం ముందు ఉంటుందని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సన్మానించారు. ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కల్యాణోత్సవం

బీబీపేట్, మార్చి 20 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో వనదుర్గ పెద్దమ్మ ఆలయ ఐదో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పెద్ద మ్మ పెద్ది రాజు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు, గ్రామస్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ ప్రారంభం

హైమాస్ట్ లైట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ నర్సింగ్‌రావు, నాయకులు

మాచారెడ్డి, మార్చి 20 : పాల్వంచ మండలంలోని మంథని దేవునిపల్లి గ్రామం స్వాగత తోరణం వద్ద ఎంపీపీ లోయపల్లి నర్సింగ్‌రావు సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామస్తుల విన్నపం మేరకు హైమాస్ట్ లైట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరవింద్, బీఆర్ఎస్ నాయకులు రామ్మోహన్, రాజు, నారాయణ, మల్లేశ్, లింగారెడ్డి, పెద్దబాలయ్య, శ్రీనివాస్‌గౌడ్, రవి, బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల నూతన కార్యవర్గం

బీబీపేట్, మార్చి 20 : మండల కేంద్రంలో బీజేపీ మండల కమిటీని జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు బట్టుపల్లి రంజిత్‌గౌడ్, మండల నాయకుల ఆధ్వర్యంలో వివిధ మోర్చాల కమిటీల అధ్యక్షులను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా పోసు శివ, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా లక్కర్సు మహేందర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా వెంకట యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేవైఎం మండలాధ్యక్షుడు శివ తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు నక్క రవీందర్, ప్రవీణ్, శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, అంబరీశ్, రాజాగౌడ్, మల్లేశం, స్వామిగౌడ్, సురేశ్, సంతోష్‌రెడ్డి, రవీందర్, శ్రీశైలం, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన బీజేపీ బీబీపేట మండల కమిటీ సభ్యులు

చెక్‌పోస్టు వద్ద రూ.60వేల నగదు పట్టివేత

పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు

మద్నూర్, మార్చి 20: మండలంలోని సలాబత్‌పూర్ చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ కొనసాగుతున్నది. ఈ సందర్భంగా బుధవారం రూ.60వేల నగదును పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. హైదరాబాద్ నుంచి నాందేడ్‌కు కారులో వెళ్తున్న ప్రతాప్‌సింగ్ వద్ద ఉన్న నగదుకు ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

దగ్గి స్టేజీ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు..

సదాశివనగర్, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని దగ్గి స్టేజీ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటుచేసినట్లు సదాశివనగర్ సీఐ సంతోష్, ఎస్సై రాజు బుధవారం తెలిపారు. వాహనదారులు తమవెంట రూ.50వేలకు మించి డబ్బులు తీసుకెళ్లరాదని సూచించారు. డబ్బులు ఎక్కువగా ఉంటే అందుకు సంబంధించిన వివరాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాయకులతో సమావేశం

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 20: పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఆర్డీవో మన్నె ప్రభాకర్ బుధవారం సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ ప్రారంభమైనందున ఎన్నికల షెడ్యూల్, ఎన్నికల నియమావళిని ఆయన ఆయా పార్టీల నాయకులకు వివరించారు. ఎన్నికల నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. సమావేశంలో నాయకులు జలంధర్ రెడ్డి, చెన్న లక్ష్మణ్, నరేశ్, ప్రభు, రజాక్, సజ్జాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో ప్రభాకర్

తండాల్లో కార్డన్ సెర్చ్

- నాటు తుపాకీ, టేకు దుంగలు స్వాధీనం

టేకు దుంగలను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

నాటు తుపాకీని పరిశీలిస్తున్న అధికారి

గాంధారి, మార్చి 20: మండలంలోని పేట్ సంగెం గ్రామంతోపాటు గుడివెనుక తండా, మర్లకుంట తండా, కాయితీ తండా, తాన్‌సింగ్‌తండాల్లో పోలీసు, అటవీశాఖ అధికారులు బుధవారం సంయుక్తంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. తండాల్లోని ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కాయితీ తండాలో ఓ నాటు తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. పేట్ సంగెం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన టేకు దుంగలను పట్టుకున్నారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, కామారెడ్డి ఎఫ్‌డీవో గోపాల్‌రావు, బాన్సువాడ ఎఫ్‌డీవో సాగర్, గాంధారి ఎఫ్ఆర్వో హిమచందన, ఏఎస్సై గణేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏబీవీపీ కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డి రూరల్, మార్చి 20: ఎల్లారెడ్డి డిగ్రీ కళాశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) నూతన కార్యవర్గాన్ని జిల్లా కన్వీనర్ చరణ్ ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జశ్వ, కార్యదర్శిగా సమీర్, ఉపాధ్యక్షులుగా వంశీ, శ్రీవన్య, వాసవి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఖేల్ జిల్లా కన్వీనర్ రోహిత్, కార్యకర్తలు శ్రావణి, సౌమ్య, పూజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

మాగిలో బోరు బావి తవ్వకం

బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న నాయకులు

నిజాంసాగర్, మార్చి 20: మండలంలోని మాగి గ్రామలో దాహార్తి తీర్చేందుకు నూతన బోరుబావి డ్రిల్లింగ్ పనులను గ్రామ నాయకులు బుధవారం ప్రారంభించారు. వేసవిలో నీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ చొరవతో బోరు వేయించామని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మెంగారం పండరి, శేఖర్, సుదర్శన్, సత్యనారాయణ, పోచయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

పిట్లం, మార్చి 20: మండలకేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం మండలకేంద్రానికి చెందిన రెడ్డిశెట్టి రాంచందర్ కుటుంబీకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ఉదయం అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జగదీశ్, భగవాన్, హరిప్రసాద్, మహేశ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

పెద్ద కొడప్‌గల్, మార్చి 20: పెద్దకొడప్‌గల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024-2025 సంవత్సరంలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ టి.నళిని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో బీసీ 1,మైనార్టీలకు రెండు, 7లో బీసీలకు ఒకటి, 9వ తరగతిలో బీసీలకు రెండు, ఎస్టీలకు ఒక సీటు ఖాళీగా ఉన్నదని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 21వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

అచ్చంపేటలోని గురుకుల పాఠశాలలో..

నిజాంసాగర్, మార్చి 20: మండలంలోని అచ్చంపేట గురుకుల పాఠశాలలో 5, 6వ తరగతుల్లో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హెన్రీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతిలో బీసీలకు ఒకటి, 6వ తరగతితో ఎస్టీలకు రెండు, బీసీలకు ఒకటి, ఓసీలకు ఒక సీటు ఖాళీగా ఉన్నదని పేర్కొన్నారు.

ఉప్పల్‌వాయి గురుకులంలో..

రామారెడ్డి, మార్చి20: మండలంలోని ఉప్పల్‌వాయి గురుకుల పాఠశాలలో ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో చేరేందుకు నిర్వహించే పరీ క్ష కోసం విద్యార్థులు www.tswreis.ac.in వెబ్‌సైట్‌లో ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21వ తేదీన ఎంపిక చేసిన కేంద్రాల్లో పరీక్ష ఉంటుందని తెలిపారు.

డోంగ్లీలోని నీటితొట్టెపై ఉన్న పోస్టర్‌ను తొలగించి సున్నం వేయించిన అధికారులు

పోస్టర్ల తొలగింపు

డోంగ్లీ, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినా.. పార్టీల పోస్టర్లు తొలగించలేదని నమస్తే తెలంగాణలో బుధవారం వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు డోంగ్లీలో ఉన్న పలు రాజకీయ పార్టీల పోస్టర్లను గ్రామ పంచాయతీ సిబ్బందితో బుధవారం తొలగింపజేశారు.

గోడప్రతుల తొలగింపు

ఎల్లారెడ్డి, మార్చి 20: ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గోడలపై ఉన్న గోడప్రతులను బల్దియా సిబ్బంది బుధవారం తొలగించారు. ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ప్రభాకర్ ఆదేశాల మేరకు తొలగింపు చర్యలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తొలగింపు ప్రక్రియ కొనసాగింది.

గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

మండల సభలో సభ్యుల డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి

రామారెడ్డి, మార్చి 20: గ్రామాల్లో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యులు డిమాండ్ చేశారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలకు నష్టం వాటిల్లిందని, క్లస్టర్ల వారీగా సర్వే నిర్వహించి పరిహారం అందించేలా చూడాలని కోరారు. పలువురు అధికారులు తమ శాఖలకు సంబంధించిన మూడు నెలల ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎంపీపీ దశరథ్‌రెడ్డి, ఎంపీడీవో సవితారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో సవితారెడ్డి, తహసీల్దార్ రోజా, వైస్ ఎంపీపీ ముత్తినేని రవీందర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు ప్రవీణ్‌గౌడ్, రాజేందర్, రాజాగౌడ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

సదాశివనగర్, మార్చి 20: ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు బుధవారం పరిశీలించారు. మండలంలోని పద్మాజివాడి, కల్వరాల్, భూంపల్లి, మోడెగామ, మల్లుపేట్, ధర్మారావుపేట్, మర్కల్, కుప్రియాల్ గ్రామాల్లో రైతులతో కలిసి దెబ్బతిన్న మక్క పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఏవో ప్రజాపతి మాట్లాడుతూ.. పంట నష్టం వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు శ్రీలక్ష్మి, శ్రీనివాస్ నాయక్, కవిత, హరిక, శిరీష, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడెగామలో పంటను పరిశీలిస్తున్న అధికారులు

డోంగ్లీలో పోషణ పక్షం

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నాగార్జున సాగర్

డోంగ్లీ, మార్చి 20: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ పక్షం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ బాధ్యుడు డాక్టర్ నాగార్జున సాగర్ మాట్లాడారు. పిల్లల ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారికి ఎలాంటి పోషకాహారం అందించాలనే విషయాలను తల్లులకు వివరించారు. అనంతరం ఐసీడీఎస్ సీడీపీవో సునంద మాట్లాడుతూ.. చిన్నారుల తల్లులు చిరుధాన్యాలు ఎక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రేణుకా చౌహాన్, సూపర్‌వైజర్లు వినోద, కొమరవ్వ, నసీమా, దేవకర్ణ, కో-ఆర్డినేటర్ బాలకృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు

వైభవంగా విగ్రహ ప్రాణప్రతిష్ఠ

కమ్మరులు నూతనంగా నిర్మించిన కాళికాదేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో నవగ్రహ పూజ, గణపతి హోమం, వాస్తు పూజ, కలశ స్థాపన తదితర కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ చేపట్టారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉత్సవాల్లో ఆలయ కమిటీ సభ్యులు వడ్ల దత్తు, వడ్ల రమేశ్, వడ్ల రామకృష్ణ, వడ్ల లక్ష్మణ్, కమ్మరి ముత్యం, వడ్ల సంతోష్, వడ్ల భూమయ్య, గణపతి, నర్సింహులు, చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదం

కల్వర్టుకు ఇరువైపులా కూలిన గోడలు

డోంగ్లీ, మార్చి 20: మండలంలోని పలు రహదారులు దెబ్బతిన్నాయి. ప్రయాణం చేయడం వాహనదారులకు ఇబ్బందిగా మారింది. డోంగ్లీ - మాధన్‌హిప్పర్గా రహదారిపై సీజన్‌లో ధాన్యం వాహనాలు ప్రయాణం చేస్తుంటాయి. రోడ్లు ధ్వంసం కావడంతో ప్రయాణం నరకప్రాయంగా ఉన్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు. డోంగ్లీ - మాధన్‌హిప్పర్గా మధ్యలో వాగుపైన ఉన్న కల్వర్టు రక్షణ గోడలు ధ్వంసం కావడంతో ప్రమాదకరంగా మారింది. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పిట్లం, మార్చి 20: మండలకేంద్రంలోని చెరువుకట్ట వద్ద వడ్ల,